జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
శుక్రవారం 10-10-2025 పేజీలు : 6


కరీంనగర్, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి):

కరీంనగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, నేడు హైకోర్టు ఇచ్చిన కీలక ఉత్తర్వులు జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎన్నికల వాతావరణాన్ని కుదిపేశాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు రంగంలోకి దిగారు.శంకరపట్నం మండలం కన్నాపూర్ ఎంపీటీసీ స్థానానికి రెడ్డి కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.శంకరపట్నం మండలం మెట్పల్లి ఎంపీటీసీ స్థానానికి గొట్టే మధు నామినేషన్ వేసారు.సైదాపూర్ జెడ్పీటీసీ స్థానానికి అరుణ లంకదాసరి నామినేషన్ దాఖలు చేశారు.ఇలా మొత్తం ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలోకి రావడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.అయితే, నేడు తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కీలక తీర్పులు వెలువరించింది.బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం.9ను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది.ఈ రిజర్వేషన్ల ఆధారంగా విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌కూ స్టే విధించింది.విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసి, ఈలోగా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.పిటిషనర్లు పేర్కొన్న “ట్రిపుల్ టెస్ట్”, 50 శాతం రిజర్వేషన్ పరిమితి అంశాలపై కూడా కోర్టు చర్చించింది.

మిగతా 2లో...

## కరీంనగర్ జిల్లాలో మూడు...

# నామినేషన్లు నమోదు






◆ కుదిపేసిన హైకోర్టు ఉత్తర్వులు ◆ నాలుగు వారాలపాటు స్థానిక ఎన్నికలపై హై కోర్టు స్టే

## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటీసీ కేంద్రాల ద్వారా నైపుణ్య శిక్షణ
- 15 రోజులలో క్రిటికల్ కేర్ భవనం పనులు పూర్తిచేసి అప్పగించాలి
- రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

2



## పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

### దుర్గంధ వెదజల్లుతున్న మురికి కాలువలు





**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)** సిరిసిల్ల పట్టణంలో వెంకంపేట రోడ్డులోని సర్దార్ నగర్ ప్రాంతంలో మోరిలలో పూడిక తీయకపోవడం వల్ల నీరు నిలిచి పైకి వచ్చి దుర్గంధం వెదజల్లుతుంది దోమలు ఎక్కువగా తయారై డెంగు మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే అవకాశం వుంది పరిశుభ్రంగా ఉంచాల్సిన సిరిసిల్ల మున్సిపల్ పట్టించుకోవడం లేదని ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసిన మోరీలను తీయడం లేదని వాపోయారు



# నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- యువతకు ఉపాధి అవకాశాలు లభించేలా ఏటీసీ కేంద్రాల ద్వారా నైపుణ్య శిక్షణ**

**- 15 రోజులలో క్రిటికల్ కేర్ భవనం పనులు పూర్తిచేసి అప్పగించాలి**

**- రామగుండంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**రామగుండం,(ప్రజా జ్యోతి), అక్టోబర్ -09:** రామగుండం ప్రాంతంలో విద్య వైద్య శాఖల పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోపు పూర్తి చేయాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. రామగుండం ఐటిఐ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏటీసీ కేంద్రం, ఎన్. టి .పి .సి లోని సాయి విద్యాలయం, పీకే రామయ్య కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గాంధీ పార్క్ లోని మండల పరిషత్ ప్రాథమిక ఉర్దూ మీడియం పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక బాలికల పాఠశాల, క్రిటికల్ కేర్ ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, సదరన్ క్యాంప్ నిర్వహణ పనులనుకలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండం ఐటిఐ లోని ఏటిసి కేంద్రంలో కోర్సులకు తగిన విధంగా యంత్రాల బిగింపు ప్రక్రియ 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏటిసి రామగుండం లో 100% ప్రవేశాలు పూర్తి కావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థుల నైపుణ్య సామర్థ్యాలను పెంపొందించి మంచి ఉపాధి లభించేలా శిక్షణ అందించాలని కలెక్టర్ సూచించారు. ఎన్టిపిసి పీకే రామయ్య కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనంలో పెండింగ్ ఉన్న కలరింగ్, ఫ్లోరింగ్ వంటి పనులు వెంటనే చేపట్టాలని అన్నారు. గాంధీ పార్క్ ఏరియాలోని ఉర్దూ మీడియం పాఠశాల, బాలికల పాఠశాలకు మంజూరు చేసిన నిధులను వినియోగించుకొని చేపట్టిన భవన నిర్మాణ పనులు 2 నెలలలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. ఉర్దూ మీడియం పాఠశాల వద్ద ఉన్న పాత భవనాన్ని పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. 15 రోజుల వ్యవధిలో 50 పడకల క్రిటికల్ కేర్ భవన నిర్మాణ పనులు పూర్తి చేసి అప్పగించాలని కలెక్టర్ సూచించారు. సదరన్ క్యాంప్ నిర్వహణ పనులు వారం రోజులలో పూర్తిచేసి దివ్యాంగులకు సదరన్ క్యాంపు ల నిర్వహణ ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏటిసి వైస్ ప్రిన్సిపాల్ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ లక్ష్మీ నారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, ఏఈ విక్రం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ జిల్లాలో మూడు నామినేషన్లు

**కుదిపేసిన హైకోర్టు ఉత్తర్వులు- రాజకీయ దిశ**

**కరీంనగర్, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ, నేడు హైకోర్టు ఇచ్చిన కీలక ఉత్తర్వులు జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా కూడా ఎన్నికల వాతావరణాన్ని కుదిపేశాయి.**కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ నామినేషన్లు:**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు రంగంలోకి దిగారు.శంకరపట్నం మండలం కన్నాపూర్ ఎంపీటీసీ స్థానానికి రెడ్డి కుమార్ నామినేషన్ దాఖలు చేశారు.శంకరపట్నం మండలం మెట్పల్లి ఎంపీటీసీ స్థానానికి గొట్టే మధు నామినేషన్ వేసారు.సైదాపూర్ జెడ్పీటీసీ స్థానానికి అరుణ లంకదాసరి నామినేషన్ దాఖలు చేశారు.ఇలా మొత్తం ముగ్గురు కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలోకి రావడంతో స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.**హైకోర్టు ఉత్తర్వుల ప్రభావం:**అయితే, నేడు తెలంగాణ హైకోర్టు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కీలక తీర్పులు వెలువరించింది.బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం.9ను హైకోర్టు తాత్కాలికంగా నిలిపివేసింది.ఈ రిజర్వేషన్ల ఆధారంగా విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌కూ స్టే విధించింది.విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసి, ఈలోగా ప్రభుత్వం కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.పిటిషనర్లు పేర్కొన్న “ట్రిపుల్ టెస్ట్”, 50 శాతం రిజర్వేషన్ పరిమితి అంశాలపై కూడా కోర్టు గంభీరంగా చర్చించింది.**రాజకీయ దిశ:**హైకోర్టు ఉత్తర్వుల వల్ల ప్రస్తుతానికి ఎన్నికల షెడ్యూల్ సస్పెన్స్‌లో పడింది. కరీంనగర్ సహా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల అభ్యర్థులు ఇప్పటికే నామినేషన్లు వేయడం ప్రారంభించగా, ఇప్పుడు ఇవి చెల్లుబాటు అవుతాయా లేదా అన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి.కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వేయడం ద్వారా పోటీలో తమ సత్తా చూపించేందుకు సిద్ధమయ్యారు.అయితే హైకోర్టు తీర్పు కారణంగా ఎన్నికల వాయిదా పడే అవకాశం కనిపిస్తోంది.దీంతో జిల్లాలో రాజకీయ సమీకరణాలు కొత్త మలుపు తిరగనున్నాయి.మొత్తంగా, కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు వేసి ఎన్నికల బరిలోకి దిగినప్పటికీ, హైకోర్టు తాజా ఉత్తర్వులు ఎన్నికల ప్రక్రియను అనిశ్చితిలోకి నెడుతున్నాయి. రాబోయే వారాల్లో ఈ పరిణామాలు జిల్లా రాజకీయాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**మానకొండూర్ అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాయితీ గూడెం గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మానకొండూర్ మండలం నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన శామంతుల శ్రీను( 37) సం “లు కరీంనగర్ వెళ్లి మక్కజొన్న విత్తనాలు తీసుకొని ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి వస్తుండగా గురువారం సాయంత్రం చేంజర్ల గ్రామంలోని ఫ్లైఓవర్ పైన హుజురాబాద్ నుండి



కరీంనగర్ వైపు ఎదురుగా వస్తున్న షిఫ్ట్ డిజైర్ కార్ టి జి 16 సి 3237 నంబర్ గల కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో శామంతుల శ్రీను ఫ్లై ఓవర్ పై నుండి క్రింద పడి మృతి చెందాడు. మృతుడికి ఒక కూతురు, ఒక కుమారుడు భార్య లక్ష్మి సంతానం కలరు. జరిగిన ఘటన ను పరిశీలించి కేసు నమోదు చేస్తున్నట్లు స్థానిక సీఐ సంజీవ్ తెలిపారు.

## తాటిచెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలు



**చొప్పదండి, అక్టోబర్ 9(ప్రజా జ్యోతి):**చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు అధికం నారాయణ గౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడిపోయారు. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. తగిన వైద్య సేవలు పొందుతున్నారని గ్రామ గౌడ సంఘం అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## సజావుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), అక్టోబర్ -09:**సజావుగా నామినేషన్ల ప్రక్రియ జరిగే విధంగా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీ హర్ష పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాలకుర్తి జడ్పిటిసి, పాలకుర్తి తక్కలపల్లి బసంత్ నగర్ ఎంపిటిసి స్థానాలకు పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ప్రీ సర్టిఫికేషన్ డెస్క్, నామినేషన్ ఫారం మంజూరు డెస్క్ , కంప్యూటర్ డెస్క్ పరిశీలించిన కలెక్టర్ అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం నామినేషన్ స్వీకరణ ప్రక్రియ సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి ర్యాలీలు అనుమతించ రాదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ స్వీకరణ సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జగన్మోహన్ రెడ్డి (జడ్పీటీసీ ),తహసిల్దార్ సునీత , ఎంపీడీఓ రామ్మోహన్,ఎంపీవో సుదర్శన్,మండల ప్రత్యేక అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కాండం పూత పద్ధతిని ప్రదర్శించిన వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**గంభీరావుపేట అక్టోబర్ 8 (ప్రజా జ్యోతి):** గంభీరావుపేట మండలం కొత్తపెల్లి గ్రామంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు పత్తి పంటలో చీడ పీడల నియంత్ర కోసం కాండం పూత పద్ధతులపై గ్రామీణ వ్యవసాయ రైతులకు ప్రదర్శన రూపకంగా తెలియజేశారు. వ్యవసాయ సాగులో రసాయన వినియోగము తగ్గించే విధానము ద్వారా కీటకాలకు హాని కలగదని వారు వివరించారు .అధిక క్రిమిసంహారక మందులు వాడడం వలన వాతావరణము కలుషితమై దాని ప్రభావము ప్రజలపై పడుతుందని వివరించారు. రైతులకు ప్రదర్శనలో విద్యార్థులు ప్రత్యక్షంగా చూపారు. పేనుబంక, పచ్చ , తెల్లదోమ, చీడపీడల నియంత్రించడంలో ఉపయోగకరమైన పద్ధతులను తెలిపారు. స్థానిక రైతులు ఈ విధానము తమ పొలాల్లో అనుసరించాలని ఆసక్తి చూపారు .విద్యార్థుల ప్రదర్శనకు హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు రైతులు వ్యవసాయ విద్యార్థులు మహేష్, ఆదిత్య, మనోజ్ ,అధ్యక్ష, ఆదిత్య ,సిద్ధార్థ పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన విద్యాసంస్థల అధినేత


**సుల్తానాబాద్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని



మియాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ విద్య సంస్థల అధినేత ఎర్రం శెట్టి మునిందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు. గురువారం మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్ సాన్వి డిఫెన్స్ అకాడమీ అధినేత మునిందర్ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. మునీందర్ కు జిల్లా పార్టీ అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మునీందర్ మాట్లాడుతూ బిజెపి పార్టీ నిష్ఠాతులైన కార్యకర్తలు కలిగిన పార్టీ అని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని భారతదేశం కోరుకుంటుందని రానున్న రోజుల లో పార్టీ ప్రతిష్టకు సీనియర్ నాయకుల నాయకత్వంలో పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, సీనియర్ నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్,మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్, శాతరాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అమలు కానీ హామీలు ఇచ్చి పదేళ్లు మోసం చేసింది బిఆర్ఎస్

**పదేండ్లు ప్రజలను దోచుకున్నవారే ధోకా కార్డు విడుదల చేయడం విడ్డురం: మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ**




**తంగళ్ళపల్లి అక్టోబర్ 9: ( ప్రజా జ్యోతి):** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విడుదల చేసిన ధోకా కార్డు పై తీవ్ర విమర్శలు చేశారు.ప్రజలకు అమలు కాని హామీలిచ్చి పదేండ్లు మోసం చేసింది మీరు. ఫామ్ హౌజ్‌లలో కూర్చొని ప్రజల కోసం ఒక్క పని చేయలేదన్నారు. సిరిసిల్లను వేదికగా చేసుకొని తెలంగాణ వ్యాప్తంగా అవినీతికి ఆజ్యం పోసింది కేటీఆర్ అన్నారు. ఇప్పుడు ప్రజా సంక్షేమ పాలన సాగుతుంటే కండ్లు మండుతున్నాయి అని అన్నారు.బీఆర్ఎస్ నేతల అసత్య ఆరోపణలు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు ఇప్పటికే అమలులో ఉన్నాయని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు కష్టతరమైనా సంక్షేమ కార్యక్రమాలను ఆపడం లేదని అన్నారు.గత పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు.పది సంవత్సరాల మీ పాలనలో అమలుకాని హామీలిచ్చి ప్రజలను మోసం చేశారనీ,ప్రజలను ఆరిగోస పెట్టి ఇబ్బందులకు గురి చేసింది మీరు కాదా అని అడుగుతున్నామన్నారు.సిరిసిల్ల, వేములవాడ గులాబీ నేతల దోపిడీ అందరికీ తెలుసన్నారు.బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పనిచేస్తుంటే వారికే కండ్లు మండుతున్నాయనీ,రైతుబంధు పేరుతో గుట్టలకు, పుట్టాలకు సాయం చూపి కోట్ల రూపాయలు దోచుకున్నాది మీరు కాదా అని అడుగుతున్నామన్నారు,సిరిసిల్ల నుంచి 3 వేల కోట్ల విలువైన ఇసుకను తరలించి కోట్లు సంపాదించినా, ఇప్పుడు ధోకా కార్డులు విడుదల చేయడం మీకే తెలుసన్నారు.ధోకా కార్డు పట్టుకొని రండి చర్చకు సిద్ధం అంటూ బీఆర్ఎస్ నేతలకు సవాల్ విసిరారు ప్రవీణ్ టోనీ,అదేవిధంగా రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.గ్రామాల వారీగా బీఆర్ఎస్ అవినీతి కార్డులను విడుదల చేస్తూ ప్రజల్లోకి వెళ్లనున్నట్లు తెలిపారు. ఈ మీడియా సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, డైరెక్టర్ లు ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆరేపల్లి బాలు, కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్,మునిగేలా రాజు, సత్తు శ్రీనివాస్ రెడ్డి, చుక్క రాజశేఖర్,మీరలా శ్రీనివాస్ యాదవ్,కొత్త రవి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ఏవైనా ఎగిరేది బిజెపి జెండానే సైనికులు లాంటి కార్యకర్తలు ఉన్న పార్టీ

**-బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి**




**సుల్తానాబాద్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి):** ఎన్నికలు ఏవైనా ఎగిరేది బిజెపి జెండానే నని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సుల్తానాబాద్ మండల రూరల్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పలువురు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొని మాట్లాడుతూ, 9 సంవత్సరాల బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్రంలో ఒరిగింది ఏమి లేదని ప్రజలు విసిగి వేసారిన అనంతరం మార్పు కోరి అరిచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ కు అవకాశం కల్పిస్తే రెండు సంవత్సరాల కాలంలోనే పూర్తిగా వైఫల్యం చెందిందని కాంగ్రెస్ పాలనలో అవగాహన లేని మంత్రులు ఒకరిని ఒకరు దూషించుకుంటున్నారే తప్ప రాష్ట్రంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలు అమలు పరిచింది లేదని హామీలను అటకెక్కించారన్నారు. ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి నీ ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని కార్యకర్తలందరూ వార్డు మెంబర్ నుండి మొదలుకొని జడ్పిటిసి వరకు పోటీలో నిలబడి బిజెపి జెండాను ఎగురవేయాలని సూచించారు. కేంద్రం ఇస్తున్న పథకాలను రాష్ట్రం తామే ఇస్తున్నామని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. వీధి దీపాల నుండి మొదలుకొని సీసీ రోడ్లు డ్రైనేజీలు స్మశాన వాటికలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం అందించిన ఘనత బిజెపి దే న ని రేషన్ బియ్యాన్ని సైతం ఉచితంగా రాష్ట్ర ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. కార్యకర్తలు సైనికుల పనిచేసి ప్రతి గడపగడపకు బిజెపి ప్రచారాన్ని తీసుకువెళ్లి బిజెపి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. భారతదేశం మొత్తం నరేంద్ర మోడీ వైపు చూస్తుందని మోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని కష్టపడి పనిచేసిన వారికి పార్టీలో గుర్తింపు లభిస్తుందని కార్యకర్తల గెలుపు కోసం మండల స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మీసా అర్జున్ రావు, సీనియర్ నాయకులు గొట్టేముక్కల సురేష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, చౌదరి మహేందర్ యాదవ్, శాతరాజు రమేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, కామణి రాజేంద్రప్రసాద్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, వేల్పుల రాజన్న పటేల్, కొమ్ము చిన్న తిరుపతి యాదవ్, లతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఇబ్బందులు ఎదురైతే షీ టీంను సంప్రదించాలి

**-మహిళల భద్రత, రక్షణకి షీ టీమ్స్ తో మరింత భరోసా**

**- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 9:** రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తునట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో, స్కూల్స్ , కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై, డయాల్ 100, టి–షేప్ యాప్ మహిళ భద్రత, రక్షణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూఆర్ కోడ్ వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే వారు, సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన, అసభ్య కరంగా ప్రవర్తించిన, మాట్లాడిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.సెప్టెంబర్ నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీమ్స్ కి మొత్తం 66 పిర్యాదులు రావడం జరిగింది.ఈ 66 ఫిర్యాదుల్లో ? 06 ఫిర్యాదులు నేరుగా షీ టీమ్స్ రామగుండం కార్యాలయాలకు (పెద్దపల్లి జిల్లా మంచిర్యాల జిల్లా షీ టీమ్స్) అందాయి.? 01 ఫిర్యాదు వాట్సాప్ నంబర్ ద్వారా అందింది.? 59 కేసులు (రెడ్ హ్యాండెడ్‌గా) పట్టుబడ్డాయి. (మొత్తం ఫిర్యాదులు – 07, రెడ్ హ్యాండెడ్ కేసులు – 59)07 ఫిర్యాదుల్లో ం ఈ–పెట్టీ కేసులు: 01, కౌన్సెలింగ్ చేసినవి: 04, సంబందింత పోలీస్ స్టేషన్‌కి రిఫర్ చేసినవి: 01, తదుపరి విచారణలో ఉన్నవి: 01షీ టీమ్స్ పెద్దపల్లి మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ప్రదేశాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డే కాయ్ ఆపరేషన్స్ నిర్వహించాయి.ఈ ఆపరేషన్ లో మొత్తం 59 మందినీ (రెడ్ హ్యాండెడ్‌గా) పట్టుకుని, –పెట్టీ కేసులు నమోదు చేసి, వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ చేసి హెచ్చరించి పంపించడం జరిగింది.ఈ 59 రెడ్ హ్యాండెడ్ కేసుల్లోం ఈ–పెట్టీ కేసులు: 10 నమోదు, కౌన్సెలింగ్ చేసినవి: 06, హెచ్చరించి విడిచిన కేసులు: 43షీ టీమ్స్ సెప్టెంబర్–2025 నెల లో లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు పెద్దపల్లి జోన్ పరిధిలో : 20, మంచిర్యాల జోన్ పరిధిలో : 20మొత్తం: 40షీ టీమ్స్ సెప్టెంబర్–2025లో సందర్శించిన హాట్‌స్పాట్లు పెద్దపల్లి జోన్ పరిధిలో 87, మంచిర్యాల జోన్ పరిధిలో 96మొత్తం: 183.

# రైతులకు మద్దతు ధర అందించడమే లక్ష్యం

- రెవెన్యూ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- ధాన్యం సేకరణలో ఇబ్బందులు లేకుండా చూడాలి
- గన్ని సంచులు, ఇతర సామగ్రి అందుబాటులో ఉన్నాయి
-జిల్లా కలెక్టర్ ఎం. హరితఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -09( ప్రజా జ్యోతి ):** రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు ధర అందించడమే లక్ష్యమని కలెక్టర్ ఎం. హరిత స్పష్టం చేశారు. ఖరీఫ్ సీజన్ 2025-26 ధాన్యం సేకరణపై పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, వ్యవసాయ శాఖ, రవాణా, మార్కెటింగ్, సహకార, ఐకేపీ, మెప్మా ఇతర శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. గత ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 2,11,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించా మని, ఈ సీజన్లో దాదాపు 2,70,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా గ్రామాల్లో వరి కోతలు మొదలు అయితే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వెంటనే ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే రైతులకు ధాన్యం కేంద్రాలకు ఎలా తరలించాలి? తేమ శాతం వివరాలు తెలిపి టోకెన్లు ఇవ్వాలని ఆదేశించారు. సన్న ధాన్యాన్ని నిర్ధారించి, దాని వివరాలు కొనుగోలు కేంద్రాల బాధ్యులకు ఇవ్వాలని సూచించారు. ఐకేపీ, మెప్మా, పీఏసీఎస్, డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ధాన్యం సేకరణ, రైతుల వివరాల నమోదు ఇతర అంశాలపై శిక్షణ ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణలో ఇబ్బందులు తొలగించాలని సూచించారు. ధాన్యం సేకరణ, రవాణా, లారీలు ఇతర ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, కామన్ రకానికి రూ.2369 నిర్ణయించిదని వెల్లడించారు. సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 13 మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ధాన్యాన్ని సేకరించేందుకు ఐకేపీ ఆధ్వర్యంలో 144, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 79, మెప్మా, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కలిపి మొత్తం 231 ప్రారంభించనున్నట్లు తెలిపారు.

**అందుబాటులో పరికరాలు:** జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. టార్పాలిన్లు 7592, తూకం వేసే యంత్రాలు 764, ప్యాడీ క్లీనర్లు 731, తేమ శాతం చూసే మెషిన్లు 603, గ్రైన్ కాలిపర్స్ 270 ఇతర యంత్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సమీక్షలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ డీసీఎస్ఓ చంద్రప్రకాష్, జిల్లా మేనేజర్ రజిత డీఏఓ అఫ్జల్ బేగం, డీఆర్డీఓ శేషాద్రి, డీసీఓ రామకృష్ణ, డీఎంఓ ప్రకాష్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-కలెక్టర్ ఎం. హరిత-బోయినపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ



**బోయినపల్లి, అక్టోబర్ -09 (ప్రజా జ్యోతి):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఎం. హరిత ఆదేశించారు. బోయిన పల్లిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని విభాగాలు, వార్డులను పరిశీలించి, సిబ్బంది హాజరు వివరాలు, రిజిస్టర్, ఫార్మసీ తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రతి రోజూ ఆసుపత్రికి వైద్యం కోసం ఎందరు వస్తున్నారో ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో అందించే సేవలపై అవగాహన కల్పించాలని, ప్రసవాలు జరిగేలా చూడాలని ఆదేశించారు.

# ఎల్ ఓ సి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్




**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లా శాంతినగర్ కు చెందిన వడ్లూరి రచన అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి 2,00,000 లక్షల ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేయించారు. ల్ఓసి మంజూరు పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేశారు.

# బీర్ పూర్ మండలంలో ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ కార్మిక సంఘం ఏర్పాటు



**బీర్ పూర్, అక్టోబర్ 9, (ప్రజాజ్యోతి):** బీర్ పూర్ మండలంలో ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ కార్మిక సంఘం ఏర్పాటు. మండలంలోని స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి కల్యాణ మండపంలో గురువారం ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ కార్మిక సంఘం ఏర్పాటు చేసుకొని అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా సంకుటాల జలపతి, ఉపాధ్యక్షులు గుమ్ముల రాజన్న, ప్రధాన కార్యదర్శిగా చీర్నేని నరేష్, కోశాధికారిగా ఆడెపు మహేష్ లను ఏకగ్రీవంగా మండలంలో ఎలక్ట్రిషన్, ప్లంబింగ్ పనిచేస్తున్న కార్మికులు 60 మంది పాల్గొని ఎన్నుకోవడం జరిగింది.

# తిరుమలలో చొప్పదండి భజన మండలి సభ్యుల సంకీర్తనలు




**చొప్పదండి, అక్టోబర్ 9(ప్రజా జ్యోతి):** టీటీడీ ఆధ్వర్యంలో తిరుమలలో హిందూ ధర్మ ప్రచార పరిషత్ నిర్వహించే అఖండ హరినామ సంకీర్తనల కార్యక్రమంలో చొప్పదండి భజన మండలిల సభ్యులు గురువారం పాల్గొన్నారు. టీటీడీ ఆహ్వానం మేరకు హనుమాన్, సాయి భజన మండలి సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు తరలి వెళ్లారు. మండలి సభ్యులు దండే లింగన్న, దూస రాము, చిలుకనూరి లక్ష్మీరాజం,మంచికట్ల విట్టల్, చీకట్ల లచ్చయ్య ,కొక్కుల వెంకన్న, పిట్టల రఘు, గాజుల రాజ్ కుమార్, పూదరి లస్మయ్య, నారాయణ, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాన్షిరావ్ వర్ధంతి కి పూలమాల అర్పించిన బాసపా పట్టణ మహిళ అధ్యక్షురాలు బిట్టు జ్యోత్స్న



**రాజన్న సిరిసిల్ల అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో చేనేత వస్త్ర వ్యాపార సంఘం లో మాన్యశ్రీ కాన్షిరాం 119 వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ కుంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు సభాధ్యక్షులు బొడ్డు మహేందర్, ముఖ్య అతిథిగ దొడ్డ సమ్మయ్య,అబ్దుల్ నభి, దొబ్బల నరేష్.సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు అరుకాల రమేష్.మహిళా పట్టణ అధ్యక్షురాలు బిట్ల జ్యోత్స్న.మాజీ ఉపాధ్యక్షులు చెట్టిపెల్లి నరేందర్.సలహా దారుడు వెంగాలా ఆంజనేయులు.తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దానం దైవసమానం

- లయన్ గంట వెంకటరమణారెడ్డి

**రామగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** అవయవ దానం దైవసమానమనీ లయన్ గంట వెంకటరమణారెడ్డి అన్నారు. సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవం సందర్భంగా గోదావరిఖని సీమ్స్ కాలేజీలో జరిగిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ తరఫున క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవయవ, నేత్ర, శరీర దానం చేసిన దాతల కుటుంబాలను ఘనంగా సత్కరించారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ అవయవ దానం దైవసమానమనీ, మన శరీర భాగాలతో ఇతరుల జీవితాల్లో వెలుగు నింపడం మాధవసేవకి మించిన గొప్ప సేవగా అభివర్ణించారు. సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 10 మంది నుండి నేత్రాలు సేకరించి, 20 మందికి కంటిచూపు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వైద్యులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళలకు రక్షణగా నారీ శక్తి బ్లూ కోర్ట్స్



**చొప్పదండి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** నారీ శక్తి లో భాగంగా మహిళల భద్రత కోసం మహిళా బ్లూ కోర్ట్స్ స్పెషల్ పోలీస్ సిబ్బందిని పోలీస్ కమీషనర్ గౌస్ ఆలాం ఉత్తర్వుల మేరకు ఏర్పాటు చేసినట్లు ఎస్సై నరేష్ రెడ్డి గురువారం తెలిపారు. మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించే ఆకతాయిలను అరికట్టేందుకు ఈ టీం పనిచేస్తుందని చెప్పారు. ఏదైనా సమస్యలు ఎదురైతే వెంటనే 100 సమాచారం అందించాలన్నారు.ప్రతిరోజు మండల వ్యాప్తంగా బ్లూ కోర్ట్ సిబ్బంది ప్రత్యేకంగా పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. మండల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## రోడ్లు దెబ్బతినడంతో విద్యార్థులకు ఇబ్బందులు



**చొప్పదండి, అక్టోబర్ 9 (ప్రజా జ్యోతి):** చొప్పదండి లోని సైనిక్ స్కూల్ కు సరైన దారి లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చాకుంట క్రాస్ రోడ్ సమీపం నుండి సైనిక్ స్కూల్ పోయే దారి పూర్తిగా బురద గుంతలతో అధ్వానంగా తయారయింది. రుక్మాపూర్ నుండి మోడల్ స్కూల్, కస్తూర్బా విద్యాలయాలకు పోయే రోడ్డు కూడా పూర్తిగా దెబ్బతింది. దీంతో ఈ మార్గంలోనైనా సైనిక్ స్కూల్ పోదామనుకునే విద్యార్థులకు వీలు కావడం లేదు. బురద గుంతలతో బైకులు, గాని వాహనాలు గాని పోయే పరిస్థితి లేదు. ఈ రోడ్డు మరమ్మతుల కోసం నిధులు మంజూరు అయ్యాయని త్వరలోనే కొత్త రోడ్డు వేస్తామని నాయకులు ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చలేదు. దీంతో విద్యార్థులతో పాటు ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. చాకుంట క్రాస్ రోడ్ సమీపంలో నుండి సైనిక్ స్కూల్ కు పోయే దారికి రైతులమంతా మట్టి పోయించుకుని వాడుకుంటున్నామని తెలిపారు. అధికారులు కానీ నాయకులు గానీ ఈ రోడ్డుకు తట్టెడు మొరం పోసే ఆలోచన చేయడం లేదని రైతులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు గానీ నాయకులు గానీ ఈ రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.

## మంథని జెఎన్టీయూలో జిమ్ నీ ప్రారంభం

**రామగిరి, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి) :** మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలోని బాలుర వసతిగృహంలో ఏర్పాటు చేసిన నూతన జిమ్ నీ గురువారం కళాశాల ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపాల్ ఎం. ఉదయ్‌కుమార్ లతో కలిసి ప్రారం భించారు. యూనివర్సిటీ నిధులతో ఏర్పాటు చేసిన ఈ



జిమ్ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక దృఢత కోసం క్రీడా వసతులతో పాటు జిమ్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి సుమన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ విజయ్‌పాల్, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, జి. సునీల్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారదర్శక పాలన కోసమే సమాచార హక్కు చట్టం

**- అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్**




**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ శాఖలలో పారదర్శకమైన పాలన అందించేందుకే సమాచార హక్కు చట్టం రూపొందించారని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సమాచార హక్కు చట్టం- 2005 అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో ఈ నెల 5 నుండి 12వ తేదీ వరకూ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం వారోత్సవాల్లో భాగంగా జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ 2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టంతో పాలనలో పారదర్శకత పెరిగిందన్నారు. జవాబుదారీతనం, పారదర్శకంగా పనిచేసేందుకు సమాచార హక్కు చట్టం దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరే సమాచారాన్ని అందించడంలో పిఐవో, ఏపీవోల బాధ్యత కలిగి ఉంటారని, వారు చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు కోరిన సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం-2005లోని అంశాలు, ఆర్టీఐ దరఖాస్తు విధానం, దరఖాస్తుల స్వీకరణ, దరఖాస్తు ఫీజు, దరఖాస్తుదారుకు ఇవ్వాల్సిన సమాచారం, పీఐవో, ఏపీఐవో ల బాధ్యతలు, తదితర అంశాలపై సమాచార హక్కు చట్టం రిసోర్స్ పర్సన్ జి. కిషన్ అధికారులు, పీఐవో, ఏపీఐవోలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేస్తామని జిల్లా అధికారులు, పిఐవోలు, ఏపీఐవోలతో అడిషనల్ కలెక్టర్ సమక్షంలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి వెంకటేశ్వర్లు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, ఏవో సుధాకర్, కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఈడిఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ కార్యాలయాల పీవోలు, ఏపీఐవోలు, అధికారులు పాల్గొన్నారు.



## ఆసుపత్రి కార్మికులకు దక్కని చట్టబద్ధమైన హక్కులు

**-సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు**

మంథని ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికులు అనేక సంవత్సరాలుగా చట్టబద్ధమైన హక్కులు దక్కక శ్రమ దోపిడీకి గురవుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. గురువారం మంథని ప్రజాసంఘాల కార్యాలయంలో మంథని ప్రభుత్వ ఆసుపత్రి, మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న కార్మికుల సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముత్యంరావు ఆసుపత్రి కార్మికులు చాలీచాలని వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకుడు మంథని లింగయ్య, సీఐటీయూ



నాయకుడు బావు రవి, ఆసుపత్రి కార్మికులు చంద్రయ్య, శ్రావణ్, అనిల్ ,భరత్, శ్రీకాంత్, రమాదేవి, స్వరూప, లక్ష్మి, పూర్ణిమ రజిత పాల్గొన్నారు.

## డ్రగ్స్ నిర్మూలనకు సంఘటితంగా పోరాడాలి

**ఎసిపి గజ్జి కృష్ణ.**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), అక్టోబర్ 9:** డ్రగ్స్ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడాలని, సమాజ శ్రేయస్సుకోసం ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేసి మాదక ద్రవ్యాల నివారణకు పాటు పడాలని జిల్లా జడ్జి (డీఎల్ఎస్ఏ) స్వప్నా రాణి అన్నారు. జిల్లా కేంద్రంలో నశా ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో గురువారం అయ్యప్పగుడి చౌరస్తాలో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. యువత మత్తుకు అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్యాషన్గా మొదలైన అలవాటు వ్యసనంగా మారి ప్రాణాలను హరించేస్తుందని మత్తు ప్రభావం అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్, ఎస్ఐ బుద్దె మల్లేష్, అడ్వకేట్ యూనిస్, ఎఫ్ ఆర్ ఓ స్వర్ణలత, నశా ముక్త్ భారత్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ ఉమ. సఖి సీఏ స్వప్న, డీహెచ్ఈడబ్ల్యు కోఆర్డినేటర్ అరుణతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పథకాల అమలు తక్కువ ప్రచారం ఎక్కువ అనేలా కాంగ్రెస్ పాలన

**- తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



**జగిత్యాల రూరల్, అక్టోబర్ 09,ప్రజాజ్యోతి:** జగిత్యాల మండలం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గురువారం రోజు జగిత్యాల మండలం లో కాంగ్రెస్ ప్రభుత్వం 22 నెలల్లో బాకీ పడ్డ బాకీ కార్డును ఇంటింటికి బిఆర్ఎస్ నాయకులతో కలిసి పంపిణీ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రెండు ఏండ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పథకాలు ద్వారా ప్రజలకు ఎంత బాకీ పడిందో తెలిసేలా కాంగ్రెస్ బాకీ కార్డు లను ప్రజలకు తెలిసేలా ఇంటింటికి పంపిణి చేస్తాం అని అన్నారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక అడ్డగోలు హామీలు ఇచ్చి ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకొని గద్దె నెక్కింది అని అన్నారు.కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తుంది కానీ ఏ ఒక్క హామీ కుడా సక్రమంగా అమలు చేయలేదు.పథకాల అమలు తక్కువ ప్రచారం ఎక్కువ అన్న తీరున కాంగ్రెస్ పార్టీ పాలన సాగుతుంది.కాంగ్రెస్ పార్టీ ని రేవంత్ రెడ్డి తో ప్రజల పక్షాన నిలదీసి కోట్లాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే.స్థానిక సంస్థల ఎలక్షన్ లో ఓట్ల కోసం ఇంటికి వచ్చిన కాంగ్రెస్ నాయకులకు బాకీ కార్డు చూపించి ఇవన్నీ ఇచ్చిన తర్వాతే ఓట్లు అడగాలని అన్నారు.ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది కానీ ఇప్పటి వరకు అమలు కాలేదు.22 నెలలుగా 2500 చొప్పున 55000 కాంగ్రెస్ ప్రతి మహిళకు బాకీ పడింది. వృద్దులకు, బీడీ పెన్షన్ వాళ్లకు అధికారం లోకి రాగానే 4000 పెన్షన్ చేస్తాం అన్నారు కానీ కేసీఆర్ ఇచ్చిన 2000 మాత్రమే ఇస్తున్నారు. 22 నెలలుగా వృద్ధులకు బీడీ పెన్షన్ దారులకు కాంగ్రెస్ 44,000 బాకీ పడింది. దివ్యంగులకు పెంచుతామన్న 6000 పెన్షన్ అమలు చేయక ప్రతి దివ్యంగునికి 22 నెలల్లో 44,000 కాంగ్రెస్ బాకీ పడ్డది.రైతు భరోసా 15,000 చొప్పున రైతులకు,కౌలు రైతులకు 14 నుండి 19 వేలు, రుణమాఫీ 2,00,000 బాకీ ఉంది.బోనస్ ప్రతి ఎకరాకు 12500 చొప్పున నాలుగు పంటలకు 50,000 రైతుకు కాంగ్రెస్ బాకీ పడింది.విద్యాభరోసా కార్డు 5,00,000 ఇస్తామన్నారు ఇవ్వలేదు.ఉపాధి హామీ కూలీలకు, ఆటో డ్రైవర్లకు సంవత్సరం కు 12,000 చొప్పున రెండు ఏండ్లకు 24,000 కాంగ్రెస్ బాకీ ఉంది విద్యార్థులకు 2 లక్షల ఉద్యోగాలు, 22 నెలలుగా ఇవ్వని నిరుద్యోగ భృతి 88,000 కాంగ్రెస్ పార్టీ బాకీ పడ్డది ఇప్పటి వరకు పెళ్లిళ్లు అయినా ఆడబిడ్డలకు తులం బంగారం, విద్యార్థులకు స్కూటి లు, ఫీ రియంబర్స్మెంట్ 8000 కోట్లు కాంగ్రెస్ పార్టీ బాకీ పడింది.కాంగ్రెస్ మోసాలను ఎండగడుతూ కాంగ్రెస్ బాకీ కార్డు ద్వారా జగిత్యాల నియోజకవర్గం లోని ప్రతి గడపకు చేరే విధంగా మండల పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి కాంగ్రెస్ మోసాలను బట్టబయలు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ లు ఎల్లా గంగానర్సు రాజన్న బుర్ర ప్రవీణ్ నాదేమ్ శంకర్ గంగారం రాయికల్ మండల అధ్యక్షులు బర్కం మల్లేష్ బిఆర్ఎస్ నాయకులు పుదరి శ్రీనివాస్ బాలే చందు పెండం శ్రీనివాస్ లైశెట్టి రమేష్ షేర్ యళ్ల మహేష్ బొల్లారం ముత్యం పోసమల్లు ఎండీ. సైఫ్ రెడ్డి రాజి రెడ్డి దేవన్న దర్శన్ శ్రీను గోపాల్ రాజు అంజన్న కోలా రెడ్డి గంగ సాగర్ గంగన్న రాజి రెడ్డి హర్షిత్ రావు శేఖర్ రమేష్ లింగన్న భీమ్ రావు గంగారావు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లోబిఆర్ఎస్ పార్టీదే గెలుపు

**జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్**




**బీర్ పూర్, అక్టోబర్ 9, (ప్రజాజ్యోతి):** సారంగాపూర్ మండలంలోని పెంబట్ల గ్రామంలో గురువారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి గడపకు చేర్చి కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు బట్ట బయలు చేస్తామని మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన ఈ ప్రభుత్వం మరోసారి ప్రజలు మోసపోకుండా వారి మోసాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఇంటికి ఈ కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు దక్కాలంటే 9వ షెడ్యూల్లో చేర్చి ప్రొటెక్షన్ కోసం రాజ్యాంగ సవరణ జరగాలని బిఆర్ఎస్ పార్టీ ముందు నుండి చెపుతున్నది. జీవో ద్వారా బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తే ఎన్నికలు జరగవు సుప్రీంకోర్టులో 50% మించకూడదు అని తీర్పు ఉంది. బీసీలకు 42% రిజర్వేషన్ల జీవో తెచ్చారు. ఇది కోర్టులో నిలబడదు అని రేవంత్ రెడ్డికి తెలుసు, మంత్రులకు తెలుసు, తెలంగాణ ప్రజలకు మొత్తానికి తెలుసు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తెలు రాజు, ప్రధాన కార్యదర్శి గంగారెడ్డి, సీనియర్ నాయకులు సాగి సత్యం రావు, జగన్, ఎండబట్ల ప్రసాద్, బైరి మల్లేష్, సాంబారి గంగాధర్, కొండ ప్రభాకర్, భూక్యా సంతోష్, సాగర్, జలంధర్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో రెండవ రోజు వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్






**వెంకటాపూర్ అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న యునెస్కో గుర్తింపు పొందిన రామప్పలో జరుగుతున్న వరల్డ్ హెరిటేజ్ కాంపెయిన్ లో రెండవ రోజు గురువారం ఆలయ గార్డెన్ ఆవరణ యోగ గురువు రాంబాబు ఆధ్వర్యంలో వాలంటీర్స్ కు గంటపాటు యోగ నేర్పించారు.ఈ సందర్భంగా ప్రొపెసర్ పాండు రంగారావు,ప్రముఖ చరిత్ర కారులు ఈమని శివ నాగిరెడ్డి కన్సర్వేషన్ ఆప్ కాకతీయ మాన్యుమెంట్స్ పన,ఎన్ఎస్ సిసి టూరిజం కో ఆర్డినేటర్ మధు వొట్టరీలు హెరిటేజ్ ఇన్ ద హ్యాండ్స్ ఆప్ యంగ్, కెపాసిటీ బిల్డింగ్ ఆండ్ ట్రైనింగ్ పై శిక్షణ ఇచ్చారు. సాయంత్రం రామప్ప దేవాలయం చరిత్ర,శిల్పకళ ప్రత్యేకత కాకతీయుల చరిత్రపై టూరిజం గైడ్ గోరంట్ల విజయకుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శ్రీధర్ రావు, అసిస్టెంట్ టూరిజం ఆఫీసర్ కుసుమ సూర్య కిరణ్, కాకతీయ హెరిటేజ్ సభ్యులు శ్రీనివాస్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫోక్సో చట్టం పై అవగాహన

**పిల్లల భద్రత కోసమే ఫోక్సో చట్టం: సీఐ అబ్బయ్య**



**తరిగొప్పుల అక్టోబర్ 9 ప్రజాజ్యోతి :**మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి విక్రమ్, నర్మేట సీఐ అబ్బయ్య, తరిగొప్పుల ఎస్సై శ్రీదేవి హాజరయ్యారు.ఈ సదస్సులో విద్యార్థినులకు 1098, 100, 1930 హెల్ప్లైన్ నంబర్లు, అలాగే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా పోక్సో చట్టం మరియు చైల్డ్ మ్యారేజ్ గురించి కూడా సమగ్రంగా వివరించారు.జడ్జి విక్రమ్ మాట్లాడుతూ పోక్సో చట్టం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులపై జరిగే లైంగిక వేధింపులు తీవ్రమైన నేరమని, అలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా 1098 చైల్డ్ హెల్ప్లైన్కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లల భద్రత అందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ చట్టం గురించి అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జానకి దేవి, భవిత సెంటర్ అడ్వకేట్ దయమణి, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సుధారాణి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సునిత, అలాగే ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాధాబైనామ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

**-ఆర్డీవో నారాయణ**



**దామెర, అక్టోబర్ 09 (ప్రజాజ్యోతి):**సాధాబైనామ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని పరకాల ఆర్డివో నారాయణ తెలిపారు. గురువారం దామెర తాహసిల్దార్ కార్యాలయం లోసాధాబై నామర ఖాస్తులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్డివో మాట్లాడుతూ.. పివోలు సాధాబైనామ దరఖాస్తులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని తెలిపారు. సాదా బైనామాదరఖాస్తుల పరిశీలన పై జీపివో లతో సమావేశమయ్యారు. ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని అన్నారు. దరఖాస్తుల పరిశీలన లో అలసత్వం సహించనని అన్నారు. వీరి వెంట తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, నాయబ్ తహశీల్దార్ ఖురేషీ గారు, ఆర్ఐ లు సంపత్, భాస్కర్ రెడ్డి, జీపివో లు, సిబ్బంది ఉన్నారు.